ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
https: epaper.
prabhathasamacharam.com
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 5 జూలై 2025 | ■ 15 పేజీలు

బాసర ట్రిపుల్ ఐటీ

## మెరిట్ లిస్టు విడుదల

- జాబితాలో 72శాతం బాలికలు
- 7 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- ఆగస్టు 4 నుంచి అడ్మిషన్లు ప్రారంభం
- వివరాలు వెల్లడించిన ఇంచార్జీ వీసీ గోవర్ధన్

15




# వానొచ్చెనంటే వరదొస్తది..

# వరదొచ్చెనంటే 'కలప'స్తోంది



12

- సరిహద్దుల్లో పుష్పరాజ్‌లు..
- ప్రాణహితను దాటిస్తున్న కలప దొంగలు
- జోరుగా కలప దందా.. యథేచ్ఛగా తరలింపు
- హద్దులు దాటి అడ్డ దారిలో పొరుగు రాష్ట్రానికి
- ప్రాణహిత నదితీర ప్రాంతంలో అక్రమ దందా
- కవ్వాల్‌లో ఇటీవల టేకు చెట్ల నరికివేత
- పరోక్షంగా సహకరిస్తున్న కొంత మంది సిబ్బంది
- సస్పెండ్ చేస్తున్నా కొంత మంది సిబ్బందిలో మార్పు రాని వైనం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి




అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో కంచే చేనుమేస్తోంది. విలువైన టేకు కలపను రక్షించాల్సిన వారే భక్షిస్తున్నారు. కలప అక్రమంగా రవాణా చేసేది స్మగ్లర్లే అయినా, దానికి పరోక్షంగా సహకరించేది మాత్రం అధికారులే అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవిని రక్షించాల్సినవారే స్మగ్లింగ్‌కు సహకరించడంతో అరణ్యం అంతా పలుచబడుతోంది. దట్టమైన కవ్వాల్ అభయారణ్యాలు మైదాన ప్రాంతాలుగా మారిపోతున్నాయి. కొందరు అటవీశాఖ అధికారులే స్మగర్లతో చేతులు కలిపి కలప అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికే పెద్ద ఎత్తున టేకు వృక్షాలు నేలకొరుగుతున్నాయి. అడవీ చుట్టూ 3 కందకాలు, ముళ్ల కంచెలను ఏర్పాటు చేసిన అడ్డదారుల్లో అక్రమ కలప రవాణా సాగుతుంది. చెక్ పోస్టుల వద్ద నిఘా కొరవడడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఎన్ని సార్లు కట్టడి చేసినా, రవాణాకు అడ్డు కట్టపడడం లేదు. ఈ మధ్య కాలంలోనే పది మంది ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం కలకలం సృష్టించింది. గత రెండు రోజులు క్రితం కవ్వాల్‌లో టేకు చెట్లు నరికివేతకు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మరో పక్క వర్షకాలం కావడంతో ప్రాణహిత నది మీదుగా టేకు కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్మగ్లర్లు కలపను తెప్పలుగా మార్చి నది మీదుగా తరలిస్తున్నారు.

నన్ను వాడుకుని..

## వదిలేస్తారా..!

- 20 సంవత్సరాలుగా పార్టీని కాపాడుకుంటూ వచ్చా..!
- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో ప్రేంసాగర్ రావు భేటీ
- మంత్రి పదవి ఇవ్వమనడంతో వెళ్లిపోయిన ఎమ్మెల్యే
- గాంధీభవన్‌లోకి వాహనాన్ని అనుమతించని పోలీసులు

మంత్రి పదవి రాలేదన్న కోపంతో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను గట్టిగా నిలదీశారని సమాచారం.

8



హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం నేపథ్యంలో హైదరాబాద్ వచ్చిన ఖర్గే.. పార్టీ అసంతృప్తులతో మాట్లాడేందుకు ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగానే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుతోను ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఖర్గేతో ప్రేమ్ సాగర్ రావు కాస్త గట్టిగానే వాదన పెట్టుకున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం మొదలైంది. ఒక సందర్భంలో ఆయనను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన పట్టించుకోక పోగా... తాజ్ కృష్ణ హోటల్ నుంచి అలిగి వెళ్లిపోయినట్లు సమాచారం.

అటవీ గ్రామాలకు

## రవాణా మెరుగుపర్చాలి

జిల్లాలోని మారుమూల అటవీ, గిరిజన గ్రామాలు, తండాలకు రవాణా సౌకర్యం మెరుగుపచ్చాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై చర్చించారు.



విద్యా సంస్థల్లో..

15

## సమస్యలపై కలెక్టర్ ఆరా

- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ రెసిడెన్షియల్ విద్యా సంస్థలను తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా..



## దూకుడు పెంచిన ఏసీబీ

- రైతు వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన మంచిర్యాల జిల్లా కోటపల్లి డిప్యూటీ తహసీల్దార్
- అవినీతి అధికారులకు ఏసీబీ వరుస ఝలక్ -2



వివరాలు 2లో

ఆదిలాబాద్ ఆర్డీవో

## వినోద్ కుమార్ బదిలీ

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో
# ఉన్నత స్థానాలకు ఎదగాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**
అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగపర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. కళాశాల విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఏకాగ్రతతో కష్టపడి చదివి సాధించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ రావు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### రూ.10 వేలు లంచం తీసుకుంటూ
# ఏసీబీకి పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్, అటెండర్

**కోటపల్లి, జూలై 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్‌తో పాటు కార్యాలయంలో తండ్రి స్థానంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న అంజి అనే యువకుడు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. కోటపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భీమారానికి చెందిన గంట నరేష్ తన తండ్రికి చెందిన 20 గుంటల భూమికి పాస్ పుస్తకం కోసం మీసేవ లో దరఖాస్తు చేసుకున్నాడు. ఇదే విషయమై తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించగా సంబంధిత అధికారి, సిబ్బంది రూ. 15వేలు లంచం డిమాండ్ చేసి రూ. 10 వేలకు ఒప్పందం చేసుకున్నారు. బాధితుడు నరేష్ ఏసీబీని ఆశ్రయించగా రంగంలోకి దిగిన అధికారులు శుక్రవారం రూ. 10వేల లంచం తీసుకుంటున్న డిప్యూటీ తహశీల్దార్ నవీన్ తో, అటెండర్ అంజిని పట్టుకున్నారు. లంచం తీసుకున్నందుకు ఇద్దరిని అరెస్టు చేశామని, కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరుపర్చనున్నట్టు ఏసీబీ డీఎస్పీ మధు తెలిపారు.

# బీసీలను అవమానించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు




**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిన తీరును ఏ ఇతర పార్టీ చూపలేదని, బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కే ఆ పార్టీకి లేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు నియామకంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీసీలను చులకనగా చూస్తూ వ్యాఖ్యలు చేసే అధికారం కాంగ్రెస్ నేతలకు లేదని, వారి పార్టీ చరిత్రే బీసీలను దూరంగా ఉంచిన ఉదాహరణలతో నిండి ఉందని విమర్శించారు. బీసీల వాదనను గట్టిగా వినిపించగలిగే ఏకైక పార్టీ బీజేపీనే అని స్పష్టంచేశారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్, ఉష్కం రఘుపతి, లాలా మున్న జోగురవి, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం కోసం రోడ్డెక్కిన ప్రజలు



**బెజ్జూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వాలు ఎన్ని మారినా మా బతుకులు మారడం లేదని బెజ్జూర్ మండలం సోమిని గ్రామ ప్రజలు శుక్రవారం రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నైతం రాజు మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఏటా వర్షాకాలం వస్తే తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, కనీసం అంబులెన్సు కూడా రాలేని పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలం వస్తే పాముకాటు వేసిన, ఆసుపత్రికి చేరకుండానే ప్రాణాలు పోయిన ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. గర్భిణీల పరిస్థితి అయితే చాలా దారుణంగా ఉంది. ఎడ్ల బండిలో డోలికట్టి బెజ్జూరు ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అడవి మధ్యలో రెండులో లెవెల్ ఒర్రెలు ఉండటం, వలన చిన్నపాటి వర్షానికే ఉప్పొంగి చుట్టు పక్క గ్రామాలతో సంబంధం తెగి నిత్యావసర సరుకులు కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఉందన్నారు. అలాగే జీఓ 49 కూడా ఎత్తివేసి పోడు వ్యవసాయం చేసుకోవటానికి అనుమతులు ఇవ్వాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కృష్ణపల్లి మాజీ ఎంపీటీసీ సాయన్న, గ్రామస్తులు చంద్రశేఖర్, పెంటయ్య, రామన్న, గ్రామ యువకులు పాల్గొన్నారు.




# మురుగు, చెత్త తొలగింపు

**ఖానాపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మురుగునీటి కాలువలలో పేరుకుపోయిన చెత్తను శుక్రవారం రోజు జెసిబితో తొలగించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్, కార్యాలయం సిబ్బంది చేతన్, శానిటేషన్ సూపర్వైజర్ మానాల శంకర్ తదితరులు ఉన్నారు.

# కదిలిన బొజ్జు అన్న సైన్యం



**ఖానాపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం రోజు హైదరాబాద్‌లోని నిర్వహించిన ఖర్గే సమావేశానికి ఖానాపూర్ క్యాంప్ ఆఫీసు నుండి భారీ సంఖ్యలో బొజ్జు అన్న సైన్యం బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్, పట్టణ అధ్యక్షులు రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి మజీద్,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, నాయకులు గంగ నర్సయ్య, షబ్బీర్‌పాషా, గంగాధర్, సత్యం, సత్యనారాయణ, షౌకత్ పాషా, శ్యామ్, శంకర్ తదితరులున్నారు.

# సర్వే త్వరగా చేయాలి

**ఖానాపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**
దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో పేద ప్రజల ఇండ్ల స్థలాల కోసం సేకరించిన వంద పది ఎకరాల భూమిని త్వరగా సర్వే చేయించి నివేదిక పై స్థాయి అధికారులకు పంపించాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సాధన కమిటీ సభ్యులు ఖానాపూర్ తహసిల్దార్ సుజాతను కోరినారు. ఆమె సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.




# మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందిద్దాం



**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**
ప్రజల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాలలో పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాల్గొని పీడిత ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి అమరుడయ్యాడని, ప్రజా ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారని తెలిపారు. పేద ప్రజల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా, తమిళనాడు గవర్నర్‌గా పని చేసిన కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని, రాజకీయ, ప్రజా సేవారంగాలలో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సం తోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో భావితరాలకు దేశ త్యాగధ నుల ఆదర్శాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో పురు షోత్తం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దుర్గా ప్రసాద్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, కుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాలకు మెరుగైన

# రవాణా సౌకర్యం కల్పించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ, ఆర్అండ్బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించగా, అందులో 9 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన 7 ప్రాజెక్టుల విషయంపై డాక్యుమెంటేషన్, నివేదికలు పూర్తి చేయాల్సిన కారణంగా పరిశీలనను వాయిదా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ చట్టాలను పాటిస్తూ గ్రామాల మధ్య రహదారి కనెక్టివిటీ, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాజెక్టులు చేపట్టే ముందు పరివేశ్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతులకు సంబంధిత శాఖలు దరఖాస్తు చేయాలని, అవసరమైన మ్యాపులు, డీపీఆర్లు సమగ్రంగా సమర్పించాలని సూచించారు. అలాగే కడెం మండలం మైసం పెట్ గ్రామాన్ని పునరావాస గ్రామంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మని ప్యాకేజ్, అటవీ హక్కుల చట్టం కింద సాగు భూములకు పట్టాలు అందించే ప్రక్రియను ప్రారంభించామని పేర్కొన్నారు. పునరావాస గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ అధికారులు నాగిని భాను, రేవంత్ చంద్ర, ఆర్డీవో రత్న కల్యాణి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఏడీ ఎస్ఎల్ఆర్ సుదర్శన్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---



## గొప్ప దార్శనిక నేత రోశయ్య

### నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య గొప్ప దార్శనికత కలిగిన నేత అని నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డా. కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా రోశయ్య సేవలు నిరూపితమైందని, ఒక నిస్వార్థ సేవాభావంతో కూడిన నాయకుడు పదవులు కోసం కాక, పరిపాలన కోసం జీవించిన మహనీయుడన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి అసాధారణ నాయకుడిగా ఎదిగిన రోశయ్య, స్వచ్ఛత, పరిపాలనలో నిబద్ధతకు గుర్తుగా నిలిచారన్నారు. ఆయన పాలన అనుభవం, ఆర్థిక మేధస్సు, రాజకీయ నైపుణ్యం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధి కారి శ్రీకాంత్ రెడ్డి, నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణు వర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



---

## ఏఐసీసీ సమావేశానికి తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు

**బెల్లంపల్లి, జూలై 4 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఎఐసిసి సమావేశాలకు బెల్లంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు పలువురు కాంగ్రెస్ నేతలుబయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీబీజీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి ఆధ్వర్యంలో పలువురు నేతలు బయలుదేరగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం కు బయలు దేరినట్లు వెల్లడించారు. కార్యక్రమానికి బయలుదేరిన వారిలోమాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, సీనియర్ నాయకులు దావ రమేష్ , ఓబిసి కో చైర్మెన్ బండి లక్ష్మణ్ , ఏడవ వార్డ్ ప్రెసిడెంట్ జమిల్, కాంగ్రెస్




పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఈశ్వర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్, మంచిరియల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బామనడ్లపల్లి భరత్, బెల్లంపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బామండ్ల రాకేష్, వైస్ ప్రెసిడెంట్ ముత్తే నవీన్, మారపాక వంశీ ,శివ మరియు యువజన నాయకులున్నారు.

---

## రోడ్డు మరమ్మతు పనులకు నిధులు మంజూరు



**భీంపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం ధనోర నుంచి కరంజి (టీ) వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల ప్రజల అవస్థలను గమనించిన బీఆర్ఎస్ నాయకులు సమస్యను బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్కు విన్నవించారు. భారీ వర్షాలు పడుతున్న సమయంలో రోడ్లు చిత్తడిగా మారి ప్రమాదాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తాత్కాలిక మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరితో శుక్రవారం భీంపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మేకల నాగయ్య యాదవ్, స్థానిక నాయకులతో కలిసి మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. శాశ్వతంగా బీటీ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కపిల్ యాదవ్, కునరపు అశోక్ యాదవ్, మనీష్ యాదవ్, నారాయణ, స్వామి,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## ఆర్మీ సైనికుడికి అండగా

# ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండలం జామ్ని గ్రామానికి చెందిన ఆర్మీ సైనికుడు కేంద్రే ఈశ్వర్ బట్టల షాపు అల్లర్లలో పూర్తిగా కాలిపోయి కోటి రూపాయల నష్టం వాటిల్లింది. శుక్రవారం నష్టపరిహారం కోసం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలిసి వివరాలు తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులకు నివేదిక ఇచ్చి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

## మహిళా విభాగం

# అధ్యక్షురాలిగా విజయ



**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా పోతు విజయ శంకర్ను నియమించామని ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జన్నారం మండల కేంద్రానికి చెందిన పోతు విజయ అనేక మహిళా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆమె సేవలను గుర్తించి మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించడం జరిగిందని, మిగిలిన వారు కూడా చేరడానికి ముందుకు రావాలన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్‌లో

# రానున్న ఐదు రోజులు వర్షాలు

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శనివారం ఉదయం వరకు ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. అన్ని జిల్లాల్లోనూ గంటకు 30-40కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని శుక్రవారం తెలిపింది.

---

## మీ-సేవ, ఆధార్ సెంటర్ల నిర్వహకులు నిబంధనలు పాటించాలి

**నార్నూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

గాదిగూడలోని మీ-సేవ సెంటర్, నార్నూర్‌లోని ఆధార్ సెంటర్‌లను కలెక్టరేట్ ఈ.డి.ఎం రవి బండి, టెక్నికల్ మేనేజర్ విలాస్ వర్మ మీసేవ సెంటర్ తనిఖీ చేస్తూ పలు సూచనలు చేశారు. మీసేవ కేంద్రాలకు వచ్చే మండల ప్రజలకు ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సేవలందించాలన్నారు. అదే విధంగా నిబంధనలకు అనుగుణంగా డబ్బులు తీసుకోవాలని, అధికంగా డబ్బులు తీసుకుంటే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల ఈఎస్డి విడుదల చేసిన నూతన మీసేవ నిబంధనల ప్రకారం సెంటర్ టైమింగ్, పెనాల్టీ రూల్స్, రిజిస్టర్, మీసేవ స్టేషనరీ రికార్డుల వివరాలను సెంటర్‌లో అందుబాటులో ఉంచాలన్నారు.





## ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

**బెజ్జూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేందములోని దీక్ష మరియు సాయి సందీప్ ఎరువుల దుకాణాలను తహసీల్దార్ పి రామ్మోహన్ రావు మరియు వ్యవసాయ అధికారి నాగరాజు తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ మరియు తూకం యంత్రాలు పరిశీలించారు. ప్రభుత్వాము నిర్దేశించిన ధరలకు ఎరువులు విత్తనాలు విక్రాయించాలని, దుకానము ఎదుట స్రాక్ నిలువ ధరల పట్టిక వివరాలు తప్పని సరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు విత్తనాలు అమ్మినచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికా రులు యూరియా కొరత లేకుండా పరివేక్షించాలన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన



**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ షీ టీమ్ సిబ్బంది, సిర్పూర్ (టీ) మండలం వేంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మాదకద్రవ్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డ్రగ్ అవేర్నెస్ అలాగే ఎన్‌డిపిఎస్ ఆక్ట్‌పైన షీ టీం, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినట్లయితే వారికి పడే శిక్షల పైన చట్టాల గురించి, నూతన చట్టాల గురించి చెప్పడం జరిగింది. మహిళలు, విద్యార్థినిలు ఆకతాయిల వేధింపులకు గురైతే డయల్ 100కు గానీ షీటీమ్ నంబర్ 87126 70565కు గానీ ఫోన్ చేసి లేదా వాట్సాప్ మెస్సేజ్ ద్వారా సమాచారం ఇవ్వాలని వివరించారు. పాఠశాల సిబ్బంది, షీటీం సిబ్బంది స్వప్న,రజిని పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య శిబిరం



**ముథోల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన బాసరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం(ఆర్బికేఎస్)లో భాగంగా విద్యార్థులకు వైద్యులు శివకుమార్, ఆయేషా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వివిధ రకాల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే అవకాశముందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మైసాజి, మంజులత తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు కాంగ్రెస్ నాయకులు

**తాండూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనానికి శుక్రవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# దివ్యాంగ బాధితులకు ప్రభుత్వం చేయూత

**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని జన్నారం మండలం చింతగూడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి పుదారి రాజన్న, కుమారుడు పుదారి సత్యనారాయణలు ఒకే రకమైన కండరాల వ్యాధితో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం హైదరాబాద్ నుండి అందిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం వారి కుటుంబాన్ని సంప్రదించి వివరాలు నిర్ధారించిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా కదలలేని స్థితిలో ఉన్న పుదారి రాజన్న, సత్యనారాయణల కుటుంబానికి తెల్ల రేషన్‌కార్డు ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి చౌక ధరల దుకాణం ద్వారా ప్రతి నెల 18 కిలోల బియ్యం అందించడం జరుగుతుందని, సత్యనారాయణ దివ్యాంగుల వర్గం క్రింద నెలకు 4 వేల 16 రూపాయలు చేయూత పెన్షన్ పొందుతుడగా, పుదారి రాజయ్య 2 వేల 16 రూపాయల వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం రాజయ్య వైకల్యాన్ని నిర్ధారించేందుకు స్లాట్ బుక్ చేసి వైకల్య ధృవీకరణ పత్రం జారీ చేయబడిన తరువాత వృద్ధాప్య ఫించను దివ్యాంగ ఫించన్ సవరించడం తీసుకుంటుందని, తద్వారా వారికి అధిక ఫించన్ మొత్తం లభిస్తుందని తెలిపారు. వారిరువురికి మెరుగైన చికిత్స అందించడం కోసం ప్రభుత్వ ఖర్చులతో వారిని హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్చాలని ప్రతిపాదించబడిందని, వారి సమ్మతితో లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రస్తుతానికి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారి ఇంటి



వద్ద పలియేటివ్ కేర్ యూనిట్ ద్వారా జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించడంతో పాటు వారికి వీల్ చైర్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం వారి చికిత్స కొరకు ఇప్పటికే చేసిన వైద్య బిల్లులతో ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

## జోగురామన్న జన్మదిన వేడుకలు



**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగురామన్న జన్మదిన వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు.మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా..నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని 465 యూనిట్ల రక్తదానం చేశారు.అంతకుముందు మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేక్ కట్ చేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్.. జోగు రామన్నను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,ప్రముఖ న్యాయవాది కేమ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**ముథోల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ రైతంగాం సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాటం మరువలేనిది అని మాజీ ఎంపిటిసి దేవుజీ భూమెష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రజాకార్ల పాలనలో దొరల గడీల పాలన అంతము చేయడానికి తుపాకీ తూటలకు ఎదురొడ్డి తెలంగాణ సాధన కోసం అమరుడైన వేగుచుక్క దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. వారి ఆశయ సాధనకై మన మందరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెత్రి విట్టల్, ఊరేకర్ సాయన్న, నర్సయి బీరప్ప, శివాజీ, బీరన్న, విట్టల్, దేవుబాయ్, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.





### మహనీయుల జీవితం

## మనందరికీ ఆదర్శం

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్దంతి, కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నెదురుమల్లి జనార్దన్ రెడ్డి వైఎస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోం మంత్రిగా, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా పని చేశారన్నారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మె కరపత్రాల విడుదల




**బెల్లంపల్లి, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని కరపత్రాలను తాండూరులో మంచిర్యాల జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి దాగం రాజారామ్ ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.భవన నిర్మాణ కార్మికులు సైతం పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన 4 లేబరు కోడ్స్ తెచ్చింద న్నారు. దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జమ్ము కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందనీ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని 10 దినంగా మార్చిందని, రాత్రి షిఫ్ట లలో మహిళలు పని చేయాలని నిర్ణయించిందని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేస్తూ, కార్మికుల సమస్యలపై సమ్మె చేయడం, నిరాశనాలపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. జిల్లాలోని కార్మికవర్గం, ప్రజలు మేధావులు రైతులు యువకులు, విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు సామాజిక సంఘాలు అందరు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు కోరుతుందని తెలిపారు. సిఐటియు నాయకులు భవన నిర్మాణ కార్మికులు ఎస్ పోశం, ఉమా శంకర్,యు. పోశం,ఇప్ప వంశీ, లింగాల కుమార్, గోలేటి కార్మికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో
# అన్ని సదుపాయాలు కల్పించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- మెనూ ప్రకారం పోషకాహారం అందజేయాలి
- భోజనానికి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వాడాలి
- పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి జిల్లా అధికారులు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్ళతో విద్యార్థులకు కల్పించవలసి సదుపాయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన చేయాలని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్న పాఠశాలలు, వసతి గృహాలకు సొంత భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మైనార్టీ సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిభా పూలే, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, గిరిజన సంక్షేమ వసతి గృహాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయా విద్యా సంస్థలలోని మంజూరైన విద్యార్థుల సంఖ్య, ప్రస్తుతం ఉన్న విద్యార్థులు, పాఠశాల భవన స్థితి, వసతి గదులు, పడకలు, మూతశ్రాలలు, శౌచాలయాల వివరాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులు పౌష్టికాహారం అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు వసతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలను శుభ్రప రచాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందిం చాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**

వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేప ట్టిన వన మహెూత్సవం కార్యక్రమం లక్ష్యాలను పూర్తి స్థాయి లో సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యా లయం ఆవరణలో వన మహెూత్సవం - 2025 కార్యక్ర మంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ వాతావరణ సమతుల్యాన్ని కాపాడుతూ భావి తరా లకు సహజసిద్ధమైన వాయువును అందించేందుకు ప్రభు త్వం వన మహెూత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాట డం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. జిల్లా లోని ఆయా శాఖలకు మొక్కలు నాటేందుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణం లోని పాతమంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మ హిళా భవన్ నిర్మాణ పనులను సందర్శించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఆర్థికంగా ఎది గేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా భవ న్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే వి ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రోశయ్య సేవలు మరువలేనివి

### రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రోశ య్య 4వ జయంతి కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సీపీ కొనిజేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... 2009 నుంచి 2010 సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తదనంతరం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల గవర్నర్‌గా పని చేయడమే కాకుండా చాలా పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా పనిచేసి తన రాజకీయ అనుభవంతో ప్రజలకు విశేష సేవ చేశా రన్నారు. ఆయన సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, భీమేశ్, సిసి ఆర్‌బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎ ఓ శ్రీనివాస్ సూపరిన్ డింట్ లు సందీప్, ఇంద్రసేనా రెడ్డి, సంధ్య, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, అర్మూడ్, స్పెషల్ పార్టీ, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి రఘునందన్‌ను పరామర్శించిన
## ఎమ్మెల్యే రామరావ్ పటేల్

**ముథోల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును ఎమ్మెల్యే రామరావ్ పటేల్ పరామర్శించారు. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఉన్నారు.



### మాదకద్రవ్యాలకు..
## దూరంగా ఉండాలి

**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు చిత్తరంజన్ ఎఎస్పీ పర్యవేక్షణలో జిల్లా ప్రజా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ ఆసిఫాబాద్‌లో షీటీమ్ ఆధ్వ ర్యంలో చట్టాలపై అవగాహన మరియు డ్రగ్స్ గురించి పిల్లల కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీటీమ్ టీం ఇంచార్జ్ ఎఎస్ఐ సునీత మాట్లాడుతూ మహిళలపై హిం స, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టా గ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉం



డాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం నెంబర్ 87126 70564 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 సంప్రదించాల న్నారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు,సిబ్బంది షీ టీం సభ్యులు రమదేవి, శ్రీనివాస్, స్వప్న పాల్గొన్నారు.

# పాత్రికేయులకు సింగరేణి క్వార్టర్లు కేటాయించాలి

### టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కి వినతి పత్రం అందజేత

**మందమర్రి, జూలై 4 (ప్రభాత సమాచారం)**

సింగరేణి వ్యాప్తంగా విధులు నిర్వహిస్తు సంస్థ అభివృద్ధికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సింగరేణి యాజమాన్యం కంపెనీ క్వార్టర్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిట్టపల్లి మధు, సత్యగౌడ్ లు కోరారు. ఈ మేరకు శు క్రవారం ఏరియా జిఎం దేవేందర్ కు వారు వినతి పత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు అహర్ని శలు ప్రజా సమస్యలపై పోరా డుతూ, తమ సమస్యలను పరిష్కరించుకోలేక పోతున్నా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు సింగరేణి యాజమాన్యం మానవత దృక్పథంతో ఆలోచించి జర్నలిస్ట్ లకు సంస్థ క్వార్టర్లు కేటాయించాలని కోరారు.



# మహనీయుల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి మన మందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన కొణజేటి రోశయ్య జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్,ఎమ్మెల్యే కోవ లక్ష్మి, యాదవ , ఆర్యవైశ్య సంఘాల నాయకులు, అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య, కొణిజేటి రోశయ్య చిత్రపటాల వద్ద జ్యోతిని వెలిగించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయులు అందరిని స్మరించుకుంటూ వారి త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కలిసి కృషి చేద్దామని అన్నారు. తెలంగాణ సాయుధం పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బహుజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరా టం చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పనిచేసే 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మేధావి అని తెలిపారు. మహనీయుల త్యాగాలను, సేవలను భావితరాల వారికి అందించాలని తెలిపారు. యువత మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సజీవన్, డిడి రమాదేవి, డి డబ్ల్యు ఓ భాస్కర్, కలెక్టరేట్ ఏవో కిరణ్ కుమార్, మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు వెంకన్న, యాదవ, వైశ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల ఆరోగ్యం కోసమే వైద్య శిబిరం

### మున్సిపల్ కమిషనర్ రాజలింగు

**మందమర్రి, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలి టిలో పని చేస్తున్న కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం గా ఉండేందుకు ఈ పరీక్షలు చేస్తున్నామన్నారు. దోమల నివారణకు సం బంధించి మున్సిపాలిటి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. హెల్త్ ఆఫీసర్ శిరీష మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని తెలిపారు. అనంతరం సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పం పిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్‌కూడ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైద్య సిబ్బందితో పాటు మున్సిపల్ ఇంజనీర్ సుమతి, రెవెన్యూ ఆఫీసర్ కిష్ట ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు గోపి క్రిష్ణ, పీఎంసీ రఘురాము, మెడికల్ ఆఫీసర్ రమేశ్ పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలి

**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రం లోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి శక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి వీడియో కార్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన, మూడు నెలల సన్నబియ్యం పంపిణీ, వన మహోత్సవం మొక్కలు నాటుట, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వర్షాకాలంలో వ్యాధులను నియంత్రణ, గురకులాల పర్యవేక్షణ, పంచాయతీలలో పారిశుధ్యం, వానాకాలంలో యూరియా, డీఏపీలను అవసరమైన మేరకు సమకూర్చడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవన్యూ సదస్సులలో జిల్లాలో 4,200 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబందనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తిరస్కరించినట్లయితే తిరస్కరణకు సంబంధించిన కారణాలను దరఖాస్తుదారుఇకి వివరించాలన్నారు. న్యాయ పరంగా పరిష్కరించే దరఖాస్తులను ఈ నెల 15 వరకు పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తుదారుడిక ఇనోటీసులు అందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాలో 51 లక్షల మొక్కలు నాటే లక్ష్యం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, డీపీవో భిక్షపతి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, వ్యవసాయ శాఖ ఏడీ మిలింద్, హౌజింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లాలోని తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిసరాల్లో దుర్వాసన





**జైనూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఎల్లాపెల్లి కలెక్టర్ ఆఫీస్ ముందర ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్‌లో రోడ్లలో నీళ్ల జమాయి దోమలు ఎక్కువయి దాని ద్వారా ప్రజలు అనారోగ్యంగా పాల్పడుతున్నారు. డబల్ బెడ్ రూమ్‌లో సరిగా మురికి కాలువలు లేవు రోడ్లమీద మురికి నీళ్లు జమాయి పరిశుభ్రంగా లేవు కావున అధికారులు స్పందించి ప్రజలను ఆరోగ్యం పాడు కాకుండా కాపాడాలని ముస్లిం సంఘ అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. డబల్ బెడ్ రూమ్ లో రోడ్లు సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలువాయి నీళ్లు కాలుషితమై ఎన్నో రోగాలకు దారితీస్తున్నాయి కావున రోడ్లమీద మొరం వేసి ప్రజల నడవడికకు రోడ్లను మరమ్మతు చేయాలని తెలిపారు. ఇందులో డబల్ బెడ్ రూమ్ యువకులు పెద్దలు ఇక్బాల్, హమీద్, మోబీన్,,హుస్సేన్ మెమన్, సొసైటీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాసిని, తదితర సభ్యులు ఉన్నారు.



## గొప్ప దార్శనిక నేత మాజీ సీఎం రోశయ్య

**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య గుంటూరు జిల్లా తెనాలిలో మధ్యతరగతి కుటుంబంలో 1933 లో జన్మించారు. రోశయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు సేవలందించారు. ఆర్థిక మంత్రిగా,ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా పనిచేశారు. ఆర్థిక మంత్రిగా 15 సార్లు రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టి దేశ రాజకీయాల్లో ప్రఖ్యాతిగాంచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2009 నుండి 2010 వరకు సుమారు 14 నెలల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. తమిళనాడు గవర్నర్ గా రెండు సంవత్సరాలు సేవలందించారు. రోశయ్య ఒక గొప్ప రాజకీయ వేత్త, మహోన్నత వ్యక్తి. రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారని, ఆయన సేవా తత్వం, ప్రజలపట్లకలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, డిపిఓ ఏవో శ్రీనివాస్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రాజా రమేష్‌ను విమర్శించే ఊరుకునేది లేదు : బీఆర్ఎస్ నాయకులు



**మందమర్రి, జూలై 4 (ప్రభాత సమాచారం)**

చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధిపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమే ష్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బిఆర్ఎస్ నాయకులపై అను చిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ నాయకు లు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు లౌడం రాజ్ కుమార్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెంచాల మదు, మండల పబ్లిసిటీ ఇంచార్జ్ తైదల జంపన్నలు హెచ్చరించారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదవి ఉన్నా లేకున్నా వైద్యునిగా కొనసాగుతూ సమాజ సేవే పరమావధిగా జిఎస్ఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక మంది నిరుపేదలకి సేవా కార్యక్రమాలు అందించిన గొప్ప వ్యక్తి రాజా రమేష్ అని అలాంటి వ్యక్తిని విమర్శించడం సిగ్గుచేటని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా చెన్నూరు నియోజకవర్గం అభి వృద్ధి చెందలేదని విమర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులకు చెన్నూ రు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చేపట్టిన అభివృద్ధి పనులు కళ్లకు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. చెన్నూరు బస్ డిపో, వంద పడకల ఆసుపత్రి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, వంతెనలు, రోడ్లను నిర్మించి నియోజకవర్గంను అభివృద్ధి చేసిన ఘనత బాల్క సుమన్, బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చెన్నూర్ ప్రజలపై ప్రేమ ఏపాటిదో ఇట్టే తెలుస్తుందని వారు ఎద్దేవా చేశారు. రైతు ప్రభుత్వం అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలలుగా రైతుల కు రైతు భరోసా, రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో అందించడంలో పూర్తిగా విఫలమైంద ని వారు మండిపడ్డారు. ఇప్ప టికైనా కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు మాను కోవాలని లేకుంటే రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని వారు స్పష్టం చేశారు.

# విద్యార్థుల వివరాలు అందజేయాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, కళాశాలలు, మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలు, మైనార్టీ విద్యాలయాలో చదివే విద్యార్థులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించేందుకు వివరాలు అందజేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లా స్థాయి గుడ్ల సేకరణ కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం మినహాయించిన అన్ని విద్యాయలయాలకు గుడ్లను సరఫరా చేయడం కోసం అవసరమైన ఈ-టెండర్ నిర్వహణ కోసం విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరం ఉంటుందో వివరాలు వెంటనే అందించాల న్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నదీమ్ అహ్మద్, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వాక్‌హుస్సేన్, ఎస్సీ అభివృద్ధి అదికారి సజీవన్ సంక్షేమాధికారులు, ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## రిమ్స్ వైద్యం అంతంతే

### బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా.విశారదన్ మహారాజ్

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి అసౌకర్యాల నడుమ సాగుతోందని మెరుగైన వైద్యం అందేది ఎప్పుడని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రలో భాగంగా శుక్రవారం రిమ్స్‌ను పరిశీలించారు. రోగులతో కలిసి మాట్లాడారు. రోగులకు పెట్టే భోజనాలను తిని చూశారు. రిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందడం లేదని, కార్డియాల జిస్ట్, నెఫ్రాలజిస్ట్ లేకపోవడంతో అత్యవసరాల్లో మరణాలు చెందుతున్నారని పేర్కొ న్నారు. ఆసుపత్రి అపరిశుభ్రంగా మరింత రోగాలు కొని తెచ్చేలా ఉందన్నారు. రోగులకు పెట్టే భోజనం సైతం నాణ్యతతో లేదని, పరవాలేదు అనే పరిస్థితిలోనే భోజనాలు ఉన్నాయన్నారు. పేద, అట్టడుగు,కులాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేంతవరకు రిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందింతవరకు దశలవారీగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఇందులో నాయకులు అన్నల లక్ష్మణ్, అగ్గిమల్ల గణేష్, దర్శనాల సుష్మ తదితరులు ఉన్నారు.

## పొలంబాటలో ట్రైయినీ సర్వేయర్లు



**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ సెంటర్‌లో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ తరగ తులు కొనసాగుతు న్నాయి. ఇందులో భాగంగానే శుక్ర వారం ట్రెయినీ సర్వేయర్లను ఆదిలాబాద్ రూరల్ మం డలం కచ్కంటి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రా లకు శిక్షకులు తీసుకెళ్లి పంటల సర్వేకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీ రాజేందర్, శిక్షకులు నిస్సార్ అహ్మద్, సంతోష్ పాల్గొన్నారు.

## చెన్నూరు రూరల్ సీఐగా బన్సీలాల్

**చెన్నూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు రూరల్ సీఐ గా పనిచేసిన సుధాకర్ బదిలీ అయిన నేపథ్యంలో ఆయన స్థానంలో బన్సీలాల్ నూతనంగా చెన్నూరు రూరల్ సీఐ గా కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలన్నారు.



# ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
### జిల్లా కేంద్రంలో పలు ఆస్పత్రుల ఆకస్మిక తనిఖీ



**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పటల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సా విధానాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలపై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు, చార్జెస్ బోర్డులు, కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ వ్యవస్థ స్కానింగ్, డయాగ్నొస్టిక్ సర్వీసుల ప్రమాణాలు, ఆరోగ్య శ్రీ , ఇతర ఆరోగ్య బీమా సేవలు, డ్రగ్స్ రిజిష్టర్ మెడికల్ నిల్వల నిర్వహణ , రిజిస్టర్లు పరిశీలించారు. కలెక్టర్ ఆసుపత్రికి విచ్చేసిన రోగులతో స్వయంగా మాట్లాడి, వారు పొందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఆసుపత్రుల భాధ్యతను గుర్తుచేసే విధంగా, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా సేవలందించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని లోపాలను గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రి యాజమాన్యానికి తగిన సూచనలు చేశారు. హాస్పిటల్ యందు కార్డియాక్ కన్సల్టెంట్ డాక్టర్ పేరును డీఎంహెచ్‌వో ఆఫీసులో రిజిస్టర్ చేయనందుకు నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. విసిటింగ్ డాక్టర్స్ పేరుని విధిగా డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రోగులకు సంబంధించిన బిల్లును ప్రింటేడ్ కాపీలో ఇవ్వాలని సూచించారు. రేట్ చాట్‌ను స్పష్టంగా రెండు భాషలో పేషెంట్ కి స్పష్టంగా కనబడేటట్టు ప్రదర్శించాలని, రేట్ చాట్ కంటే అధిక బిల్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ కార్డు సేవల. ఇన్స్యూరెన్స్ పై పూర్తిగా రోగికి, వాళ్ళకి సంబంధించిన వారికి అవగాహన కలిగించాలని సూచించారు. స్కానింగ్ సర్వీసులకు సంబంధించిన అధికారిక సర్టిఫికేట్లు, లింగ నిర్ధారణ నిషేధం బోర్డు ప్రదర్శించాలని సూచించడం జరిగింది, మెడికల్ షాప్ ను తనిఖీ చేసి లైసెన్స్ కలిగిన ఫార్మాసిస్ట్ పని చేయాలని, షెడ్యూల్ క్యాటగిరికి సంబందించిన మందులకు లైసెన్స్ లేదని, షెడ్యూల్ రిజిష్టర్ మెయింటైన్ చేయక పోవడం, తదితర పరిశీలనలో ఈ లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ యాక్ట్‌కి విరుద్ధంగా ప్రవర్తించే హాస్పిటల్స్ పై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన వ్యక్తి నుండి సమాచారం తీసుకున్న కలెక్టర్ అంతకుముందు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకున్న వ్యక్తితో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడారు. వైద్యసేవల విషయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఏవైనా అధిక ఫీజు లు వసూలు చేశారా అనే ప్రశ్నకు, సదరు వ్యక్తి అలాంటిదేమీ లేదని, వైద్య సేవలు మెరుగ్గా అందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, శ్రీధర్, డాక్టర్ సందీప్ ఐత్వార్, డాక్టర్ శిల్ప, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ ఉన్నారు.

## నిర్మల్ ఎస్పీ కార్యాలయంలో రోశయ్య జయంతి వేడుకలు



**నిర్మల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ... రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారని, ఆయన సేవా తత్వం, ప్రజలపట్లకలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మెడికల్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్ర మంలో భాగంగా కాలేజీ ప్రిన్సిపల్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాతావరణాన్ని అందించేందుకు, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు వనమహోత్సవంలో భాగస్వాములై మొక్క లు నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కాలుష్యాన్నినియంత్రించేందుకు చెట్లను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, సూపర్టెండేట్ పాషా, శ్యాంబాబు, సుమంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ లలిత, ఏపీవో బుచ్చన్న ,వైద్య విద్యార్థులు, మెడికల్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి యత్నించిన మహిళ అరెస్ట్

**నిర్మల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

బస్టాండ్ కేంద్రంగా అమాయక మహిళల మెడలో నుంచి బంగారం గొలుసులను దొంగలిస్తున్న ఇద్దరు మహిళలను శుక్రవారం అరెస్టు చేసినట్టు నిర్మల్ ఎస్పీ రాకేష్ మీనా తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. ఈనెల 30న నిర్మల్ బస్టాండ్‌లోని బోత్ స్టేజ్ వద్ద కడెం మండలానికి చెందిన అనే వృద్ధురాలి మెడలో నుంచి సాగింటి లక్ష్మి పందెన కవిత అనే ఇద్దరు మహిళలు పథకం ప్రకారం వృద్ధురాలి మెడలో నుంచి కత్తెర సాయంతో రెండు తులాల బంగారు గొలుసును అపారించడం జరిగిందన్నారు. అదిలాబాద్ పిట్టల వాడకు చెందిన చాగంటి లక్ష్మి వృద్ధిరాలితో మాటలు కలపగా స్పందిన కవిత గొలుసులు కత్తిరించడంతో వృద్ధురాలు కేకలు వేయగా ఇద్దరు పారిపో యినట్టు తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానంతో వారి ద్దరిని పట్టుకొని బుధవారం పేటలో అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ రాకేష్ మీనా వివరించారు. పరిచరిలేని మహిళల పట్ల మాటలు కలిపితే అప్రమత్తంగా ఉండాలని అనుమానం ఉం టే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ర్సై సంజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నన్ను వాడుకుని వదిలేస్తారా..!

- కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచాను..
- 20 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో పార్టీని కాపాడుకుంటూ వచ్చనని ఆవేదన..
- నాకు హామీ ఇచ్చి.. ఇప్పుడు మాటమార్చారు..
- ఖర్గేతో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు భేటీ





**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

మంత్రి పదవి రాలేదన్న కోపంతో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను గట్టిగా నిలదీశారని సమాచారం. హైదరాబాదులో నేడు జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం నేపథ్యంలో హైదరాబాద్ వచ్చిన ఖర్గే.. పార్టీ అసంతృప్తులతో మాట్లాడేందుకు ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగానే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతోను ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఖర్గేతో ప్రేమ్ సాగర్ రావు కాస్త గట్టిగానే వాదన పెట్టుకున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం మొదలైంది. ఒక సందర్భంలో ఆయనను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన పట్టించుకోక పోగా... తాజ్ కృష్ణ హోటల్ నుంచి అలిగి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు.

**వాడుకుని వదిలేస్తారా...**

ఖర్గేతో ప్రేమ్ సాగర్ రావు భేటీ సందర్భంగా పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు 20 సంవత్సరాలుగా తాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని కాపాడుకుంటూ వచ్చానని ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా చెప్పారు. అలాగే పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో రేవంత్ రెడ్డి తొలి సమావేశం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేస్తే ఆ సభకు పూర్తిగా ఆర్థిక వనరులు వెచ్చించి సక్సెస్ చేసింది నేను కాదా అని ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే సీఎల్పీ నేతగా పాదయాత్ర చేపట్టిన భట్టి విక్రమార్క కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసింది ఎవరని ప్రశ్నించినట్లు సమాచారం. మంచిర్యాల సభలో తనకు మంత్రి పదవి ఇస్తామని చెప్పింది మీరు కాదా అని కూడా అడిగినట్లు తెలుస్తున్నది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మంత్రి పదవి ఇవ్వడం కుదరదని ఖర్గే చెప్పారని.. దీంతో ఆగ్రహంతో ఉన్న పీఎస్ఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. భట్టి విక్రమార్క సముదాయించే ప్రయత్నం చేశారని అయినప్పటికీ పిఎస్సార్ అలిగి వెళ్లిపోయారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం మొదలైంది. ఈ వ్యవహారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ తోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అలజడి రేపుతున్నది.

**చీఫ్ విప్ పదవి ఇస్తామన్నా... నో చెప్పిన పీఎస్ఆర్**

ఒక దశలో అసెంబ్లీలో చీఫ్ విప్ పదవి ఇస్తామని ప్రేమ్ సాగర్ రావుకు ఆశ చూపగా... ఆయన మాత్రం కరాకండిగా తనకు ఆ పదవి వద్దని ముఖం మీదే చెప్పి బయటకు వచ్చేశారని ప్రచారం జరుగుతున్నది. తనకు మంత్రి పదవి ఇప్పించే విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం హామీ నిలుపుకోలేకపోయారని పీఎస్ఆర్ తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది. ఇలా పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన తనను అందరూ వాడుకొని వదిలేశారని తన సన్నిహితుల వద్ద అంతరంగాన్ని చెప్పినట్లు తెలుస్తోంది.

# సత్వరమే సీఎంపీఎఫ్ సేవలు

## సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి

**మందమర్రి,జూలై 4 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే సిఎంపిఎఫ్ సేవలు అందించేలా చర్యలు చేపట్టినట్లు సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరిపచౌరి స్పష్టం చేశారు. ఏరియా లోని జిఎం కార్యాల యం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పిఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు సి-కేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే కొత్తగా సీఎం పిఎఫ్ పెన్షన్‌కి సంబం ధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని అమలు చేశామ న్నారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్‌గా సీఎంపిఎఫ్ పెన్షన్ క్లైములు సెటిల్ చేస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఏరియా జిఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రయాస్ ద్వారా సీఎంపిఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీఎంపిఎఫ్ రీజినల్ ఆఫీసు సిబ్బంది, అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.





## పోరాట యోధుడు

# దొడ్డి కొమురయ్య

**ఖానాపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని సీపీఎం నిర్మల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూతన్ కుమార్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామంలో ఉన్న కొమురయ్య విగ్రహానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జూరులో భారీ వర్షం

**బెజ్జూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఒకేసారి వర్షం కురియడం ముందుకు సాగుతాయి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది.. గాలుల ధాటికి పలుచోట్ల భారీ వృక్షాలు నేలకూలయాయి.. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.. ఇదిలా ఉండగా వర్షంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది.. ఇక సాగు పనులు ముమ్మరం చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# వీధి దీపాల ఏర్పాటు

**ముథోల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ముథోల్‌లోని వివిధ వార్డుల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వీధి దీపాల ఏర్పాటును పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ పరిశీలించారు. సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వార్డుల వారీగా యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలను అమర్చడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# భార్య హత్య కేసులో భర్త అరెస్టు

## విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ కుమారస్వామి



**తాండూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

భార్యను హత్య చేసిన కేసులో నిందితుడిని కన్నెపల్లి పోలీసులు అరెస్టు చేశారు. తాండూర్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో కేసు వివరాలను సీఐ కుమారస్వామి వెల్లడించారు. మంచిర్యాల జిల్లా కన్నేపల్లి మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన ముడిమడుగుల తిరుపతికి తులసితో వివాహం జరిగింది. తిరుపతి కూలి పని చేస్తూ భార్య, నాలుగు సంవత్సరాల కూతుర్ని పోషిస్తున్నాడు. తన భార్య తులసి(35) వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని భర్త తిరుపతి అనుమానిస్తూ కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గత బుధవారం రాత్రి తిరుపతి మద్యం సేవించి భార్య తులసితో గొడవపడ్డాడు. ఇంట్లో తులసి నిద్రిస్తుండగా మద్యం మత్తులో గురువారం తెల్లవారుజామున గొడ్డలితో తులసి మెడపై నరికాడు. తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు. ఈ సమావేశంలో కన్నేపల్లి ఎస్సై గంగారం పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకానికి నిధుల మంజూరు పట్ల హర్షం

**ముథోల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ముథోల్ మండలంలోని బ్రహ్మన్‌గావ్ ఎత్తిపోతల పథకానికి ఐదు కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల శ్రీ వీరాంజనేయ స్వామి ఎత్తిపోతల పథకం చైర్మన్ మాజీ జడ్పిటిసి సభ్యుడు మంత్రివార్ గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం ను దొంగలు ధ్వంసం చేయడం వలన నీటిపారుదల శాఖ అధికారుల చొరవతో ఆరు కోట్ల 50 లక్షల అంచనాలు తయారు చేసి పంపడం జరిగిందన్నారు. పై ఎత్తిపోతల పథకం ద్వారా బ్రాహ్మణ్గాం, గన్నోర, రువ్వి, శెట్టి పల్లి, కిర్గుల్(కె), కిర్గుల్(బి), ఓని గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నిధులు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల్ చారికి సైతం కృతజ్ఞతలు తెలిపారు. మే నెల చివరి వారంలో బ్రాహ్మణ గావ్ గ్రామానికి వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన అప్పటి ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి నిధుల విషయం తేవడంతో నిధుల మంజూరైనట్లు పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్కకు సైతం కమిటీ సభ్యులు, రైతులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు సైతం నిధుల మంజూరుకు తమ వంతుగా సహకరించారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం అన్నారు.





# అతడిని పెళ్లి చేసుకోవాలని ఫిక్స్ అయ్యా..

ఈ మధ్య నటి సమంతకు సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పుడు సామ్ టాటూకి సంబంధించి మరో వార్త వైరల్ గా మారింది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సామ్ తన మొదటి టాటూ గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను 18 ఏళ్ల వయసులో మొదటి టాటూ వేసుకున్నట్లు తెలిపింది. అప్పుడు తాను ప్రేమలో ఉన్నానని.. ఆ వ్యక్తిని పెళ్లి చేసుకుంటానని భావించి టాటూ వేసుకున్నానని చెప్పింది. అయితే ఆ ప్రేమించిన వ్యక్తి ఎవరో మాత్రం చెప్పలేదు సామ్. అలాగే ఆ టాటూ ఎక్కడ ఉందో కూడా చెప్పనని చెప్పారట. ఈ కామెంట్స్ కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రస్తుతం సినిమాల కంటే సోషల్ మీడియాలో ఎక్కువ యాక్టీవ్ గా కనిపిస్తున్నారు. తరచూ ఫిట్ నెస్, యోగా, మెంటల్ హెల్త్ కి సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటుంది. ఓవైపు నటిగా రాణిస్తూనే.. మరోవైపు ప్రొడక్షన్ రంగంలోనూ ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా బ్యానర్ పై సామ్ నిర్మించిన తొలి సినిమా 'శుభం' సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం సమంత రాజ్ అండ్ డీ దర్శకత్వంలో 'రక్త్ బ్రహ్మాండ్' సీరీస్ చేస్తోంది. దీంతో పాటు తన సొంత ప్రొడక్షన్ లో 'మా ఇంటి బంగారం' మూవీ కూడా చేస్తోంది. ఇదిలా ఉంటే సామ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరు తో డేటింగ్ లో ఉన్నారంటూ గత కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారు అనే ప్రచారం కూడా జరిగింది. కానీ, మరోవైపు వారిద్దరూ కేవలం స్నేహితులు మాత్రమేనని.. ఇంకేమీ లేదని సామ్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆమధ్య సామ్ కి సంబంధించిన ప్రతీ ఈవెంట్స్ లో, ఫొటోల్లో రాజ్ కనిపించడంతో ఈ రూమర్లు మొదలయ్యాయి.

జానీ మాస్టర్ ఎఫెక్ట్..





# నయనతార, విఘ్నేష్‌పై దుమ్మెత్తి పోస్తోన్న నెటిజన్లు!

ఓ మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోక్సో కేసు నమోదు కాగా కొన్నిరోజులు జైల్లో ఉండి బెయిల్ మీద రిలీజైన విషయం తెలిసిందే. అయితే జానీ మాస్టర్‌ను నయనతార, విఘ్నేష్ శివన్‌లు వారి సినిమాకి ఎంచుకున్నారు. ఈ విషయాన్నివారు సోషల్ మీడియాలో ప్రకటించడంతో నెటిజన్లు వారిపై తీవ్రంగా మండి పడుతున్నారు.మైనర్ వేధింపులు చేసిన ఇలాంటి డైరెక్టర్‌పై వేటు వేయకుండా ఎందుకు అవకాశం ఇచ్చారని అంటున్నారు. మరికొందరు జానీ మాస్టర్ టాలెంట్‌ను గుర్తించారని, మంచి పనిచేశారని నయనతార, విఘ్నేష్‌ను ప్రశంసిస్తున్నారు. అయితే నయనతార, విఘ్నేష్ శివన్‌లు నిర్మిస్తున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా కోసం కొరియోగ్రాఫర్‌గా జానీ మాస్టర్‌ను తీసుకున్నారు. జానీ మాస్టర్ ఫొటోలను షేర్ చేసి ఈ విషయాన్ని ప్రకటించారు. దీంతో వీరిపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ ఘటనపై టాప్ సింగర్ చిన్మయి శ్రీపాద కూడా స్పందించారు. మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో బెయిల్‌తో బయకు వచ్చిన ప్రతిభావంతులైన నేరస్థులను ప్రోత్సహిస్తున్నారని ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# రెడ్ డ్రెస్‌లో మెరిసిపోతున్న మిల్క్ బ్యూటీ..

టాలీవుడ్ హీరోయిన్ తమన్నా భాటియా రెడ్ డ్రెస్‌లో పిచ్చేక్కించే స్టిల్స్‌లో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ డ్రెస్‌లో మిల్క్ బ్యూటీ అదిరిపోయిందని నెటిజన్లు అంటున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ హీరోయిన్ తమన్నా భాటియా రెడ్ డ్రెస్‌లో పిచ్చేక్కించే స్టిల్స్‌లో ఉన్నఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ డ్రెస్‌లో మిల్క్ బ్యూటీ అదిరిపోయిందని నెటిజన్లు అంటున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.





# పెళ్లి పీటలెక్కబోతున్న బోనీ కపూర్ కూతురు..

బాలీవుడ్ నిర్మాత, నటుడు బోనీ కపూర్ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన పెద్ద కుమార్తె, హీరో అర్జున్ కపూర్ చెల్లి అన్షు లా కపూర్ పెళ్లి పీటలు ఎక్కబోతున్నారు. జులై 3న తన చిరకాల స్నేహితుడు రోహన్ ఠక్కర్ ని నిశ్చితార్థం చేసుకుంది. ఈ జంట న్యూయార్క్ లో ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఈ విషయాన్ని అన్షు లా కపూర్ తన సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. దీంతో సెలెబ్రిటీలు, కుటుంబ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చెల్లెల్లు జాన్వీ కపూర్, ఖుషీ.. "మా అక్క ఎంగేజ్ అయ్యింది" అంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే అన్న అర్జున్ కపూర్ "మీ ఇద్దరికీ సంతోషకరమైన జీవితం ఉండాలి. ఈ రోజు అమ్మను కాస్త ఎక్కువగా మిస్సయ్యాను! లవ్ యూ గైస్" అని రాశాడు.ఈ మేరకు అన్షు లా తమ ప్రేమ ప్రయాణాన్ని వివరిస్తూ ఒక భావోద్వేగ నోట్‌ను రాసింది. తమ పరిచయం ఒక అర్ధరాత్రి చాటింగ్‌తో మొదలైందని ఆమె గుర్తుచేసుకుంది. "ర్యాండమ్ గా ఒక మంగళవారం రోజు మేము 1:15 గంటలకు మేము మాట్లాడటం మొదలుపెట్టాం.. అలా గంటల తరబడి మాట్లాడుకున్నాం. ఇప్పుడు సరిగ్గా మూడు సంవత్సరాల తర్వాత, నాకిష్టమైన నగరంలో, సెంట్రల్ పార్క్‌లోని కోట ముందు అదే 1:15 గంటలకే రోహన్ నాకు ప్రపోజ్ చేయడం మాజిక్‌లా అనిపించిందని" ఆమె పేర్కొంది. ఒక డేటింగ్ యాప్ ద్వారా కలుసుకున్న ఈ జంట పరిచయం పెళ్లి పీటల వరకు వెళ్ళింది.




## రిజర్వాయర్, చెక్ డ్యాంల పనుల
# పురోగతిపై బోథ్ ఎమ్మెల్యే ఆరా

### ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం - పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశం

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)** బోథ్ నియోజకవర్గంలో కొనసాగుతున్న 11 చెక్ డ్యాంల పనుల పురోగతులపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆరా తీశారు. ఆదిలాబాద్ పట్టణంలోని పెన్ గంగ భవన్ లో శుక్రవారం ఇర్రిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాజెక్ట్ ల పెండింగ్ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పిప్పల్ కోటి రిజర్వాయర్, దేగామ రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్యలపై అధికారులను పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం తేజపూర్, బుగ్గరాం, పిప్రి, లిఫ్ట్ ఇర్రిగేషన్లపై ఎమ్మెల్యే అరా తీశారు. అదేవిధంగా ఆడిగామ, కజ్జర్ల, మత్తడి వాగు, చింతలబొరి, పురుషోత్తం పూర్, సీతా గొంది కేనాళ్ల మరమ్మతు పనులు ఎక్కడి వరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిరిచేల్మా దేవాలయం వద్ద, అలాగే మత్తడివాగు బ్రిడ్జిల నిర్మాణం, పిప్పల కోటి మరియు చనక కొరట ప్రాజెక్టుల భూ సేకరణపై ఆరా తీశారు. బోథ్ నియోజకవర్గంలో ఉన్న అన్ని పనులను వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా వారికి ఆయన సూచించారు. నియోజకవర్గంలో నూతనంగా కావలసిన ప్రాజెక్ట్ అవసరాలపై ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.



## పురుగుల మందు తాగి
# యువకుడు ఆత్మహత్య

**బజార్‌హత్నూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)** మండలకేంద్రానికి చెందిన సుకుల్ తరుణ్ సింగ్ (23) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం బజార్ హత్నూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఏఎస్సై లింబాజీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన సుకుల్ తరుణ్ తన ఇంటి నుంచి బహిర్భూమికి వెళ్లి ఇంటి సమీపంలో చెరువు గట్టుపై పురుగుల మందు తాగి పడి పోయాడు. గమనించిన కుటుంబికులు వెంటనే అతడిని ప్రాథమిక దవఖానాకు తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం 108లో జిల్లా కేంద్రం లోని రిమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని వెల్లడించారు. మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెందడంతో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తండ్రి ప్రేమ్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దుర్గం అశోక్

**మందమర్రి, జూలై 4 (ప్రభాత సమాచారం)** బిజెపి జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ కు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దురం అశోక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. శుక్రవారం హైదరాబాదులోని లక్ష్మణ్ నివాసంలో ఆయన కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల మాజీ అధ్యక్షులు రామయ్యలు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా



### బిజెపి నాయకులు ధార రవి సాగర్

**మందమర్రి, జూలై 4 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునేది నిరుపేద విద్యార్థులే అని వారికి అన్నివేళలా అండ గా ఉంటూ వారి విద్యాభివృద్ధి కి తగిన ప్రోత్సాహం అందిస్తానని మండల బిజెపి నాయకులు ధార రవి సాగర్ స్పష్టంచేశారు. మండలం లోని పొన్నారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవా రం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, బ్యాగ్స్ నోటు పుస్త కాలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ప్రైవేట్ పాఠ శాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరుస్తు న్నారన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించా లనే లక్ష్యంతో విద్యాసామాగ్రి పంపిణీ చేపట్టామని, భవిష్య త్తులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాను అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. బిజెపి మండల యూత్ ప్రెసిడెంట్ పెంచాల రంజిత్ అధ్యక్షతన నిర్వహించి న కార్యక్రమంలో బిజెపి మండల జనరల్ సెక్రెటరీ మంజరి వెంకటేష్, క్యాతన పల్లి యూత్ ప్రెసిడెంట్ సంతు రామ్, యువ మోర్చా నాయకులు కాపురపు వినయ్, ఎగిరపు సామ్యూల్, జమ్మిడి దిలీప్, గ్రామస్తులు మాసు బానేష్, మల్లయ్యలు పాల్గొన్నారు.




## అటవీ శాఖ అధికారుల
# దిష్టిబొమ్మ దహనం

**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)** అటవీశాఖ అధికారుల తీరును నిరసిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారుల దిష్టిబొమ్మను దహనం చేశారు. శుక్రవారం జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ ఆదివాసులపై అక్రమంగా కేసులు బనాయించి హింసకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జన్నారం మండలం తబలాపూర్ లో ఆదివాసీల దైవం భీమన్న దేవుని గుడిని అటవీశాఖ అధికారులు ధ్వంసం చేయడం అన్యాయమన్నారు.

## కాగజ్‌నగర్‌లో వర్షపు
# నీటి కాలువపై ఉద్రిక్తత

**కాగజ్‌నగర్, జూలై 4 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్‌లోని కాపువాడ 6వ వార్డులో వర్షపు నీరు నిలిచిపోవడంతో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ శుక్రవారం కొత్త కాలువ తవ్వకానికి ప్రయత్నించారు. అయితే, మాజీ కౌన్సిలర్ జైచందర్, కాలనీవాసులు దీనికి వ్యతిరేకంగా అభ్యంతరం తెలిపారు. శాశ్వత పరిష్కారం కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కమిషనర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



**కుభీర్, జూలై 4 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రం కుభీర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి శంకర్ సందర్శించి మధ్యాహ్న భోజనం కోసం వండిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించా లన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్బుక్లు అందినాయ అని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట మండల విద్యాధికారి విజయకుమార్, సిఆర్పి పుప్పాల ఆనంద్, హెచ్‌ఎం సట్ల గంగాధర్ తదితరులున్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

**మందమర్రి, జూలై 4 (ప్రభాత సమాచారం)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జియం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జిఎం జి దేవేందర్ రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం జిఎం మాట్లాడుతూ కొణిజే టి రోశయ్య గుంటూరు జిల్లా, వేమూరులో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడన్నారు. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారని ఆయన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున, రోశయ్య రాజకీయాల్లోకి ప్రవేశించారని, 1968లో మొదటి సారి, 1974, 1980 లలో శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారని. ఆయన సెప్టెంబరు 3, 2009 నుండి నవంబరు 24, 2010 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పనిచేశారనీ గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేసి, 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆర్థిక మంత్రిగా ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఆయన అనేక రకాలుగా సేవలు అందించారని ఆయన సేవలను కొనియా డారు ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# బాధ్యత నాదే..

- స్థానికంలో ముందుడి గెలిపిస్తా
- మళ్లీ అధికారం మనదే..
- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో ప్రజల్లోకి వెళ్లాలి
- సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గే

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తనదేనని, ఎన్నికల పోరులో అందరి ముందు తాను ఉండి పోరాడుతానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాయని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమల్లో ముందున్నామని, పార్టీ కార్యకర్తలే ప్రభుత్వం తరపున ప్రచారకర్తలుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగబోతున్నాయని, మహిళలకు రిజర్వేషన్లు అమలవబోతున్నాయని పేర్కొన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు.











# కలప తెప్పలు అధికారుల కళ్లకు గంతలు



■ ప్రాణహిత నది మార్గంలో అక్రమ దందా
■ ప్రాణహిత,జాతీయ రహదారి మార్గంలో..
■ తెప్పల ద్వారా ప్రాణహిత నదిమీదుగా తరలింపు
■ కలప అక్రమ రవాణాకు అడ్డాగా ప్రాణహిత తీరం



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ప్రాణహిత నది మీదుగా టేకు కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్మగ్లర్లు కలపను తెప్పలుగా మార్చి నది మీదుగా అక్రమంగా తరలిస్తున్నారు. అధికారుల కళ్లు కప్పి మహారాష్ట్ర నుంచి మంచిర్యాల మీదుగా ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి కలప అక్రమ రవాణా తగ్గినట్లు అధికారులు భావిస్తున్నప్పటికీ స్మగర్లు గుట్టుచప్పుడు కాకుండా లక్షల రూపాయల విలువగల కలపను ఎల్లలు దాటిస్తూనే ఉన్నారు. మహారాష్ట్రలోని పలు గ్రామాలకు ప్రాణహిత ఇవతలి వైపున ఉన్న పలు ఊర్లతో రాకపోకలు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇందులో అక్రమంగా చేసే దందాలే అధికంగా ఉన్నాయి. ప్రాణహిత నది సరిహద్దున ఉన్న మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో వివిధ గ్రామాల మీదుగా జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కలప అక్రమ రవాణా అవుతోంది. ఆయా మండలాల్లోని పలు గ్రామాలు ప్రాణహిత నదీ తీరానికి సరిహద్దున ఉన్నాయి. నదీ అవతలి వైపు ఉన్న మహారాష్ట్రలోని తేకడ, రేగుంట, గర్కంపల్లి, మొట్లగూడెం తదితర ప్రాంతాల నుంచి అక్కడి స్మగర్లు టేకు చెట్లను నరికి దుంగలుగా మలుస్తున్నారు. ఈ దుంగలతో తయారు చేసిన తెప్పలను వర్షాకాలంలో ప్రవాహం ఉన్న రోజుల్లో ప్రాణహిత మీదుగా ఇవతలివైపు తరలిస్తున్నారు. వేసవిలో నీరులేని సమయంలో నేరుగా వాటిని నది దాటిస్తున్నారు. అలా ప్రాణహిత దాటి తెలంగాణకు వచ్చిన కలపను స్మగ్లర్లు స్వాధీనం చేసుకొని రహస్య ప్రాంతాల్లో నిలువ చేసుకుని అదునుచూసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**జాతీయ రహదారి మీదుగా..**
మహారాష్ట్రలోని అటవీ ప్రాంతాల నుంచి కలపను ఇవతలి వైపు సులువుగా తరలించేందుకు అక్కడి స్మగ్లర్లకు ప్రాణహిత నది కలిసి వస్తోంది. అక్రమ కలపను పట్టణ ప్రాంతాలకు తరలించేందుకు ఇక్కడి స్మగ్లర్లు 63వ జాతీయ రహదారిని ఎంచుకుంటున్నారు. అక్కడి కలప డిపోల్లో కొంతమేర పర్మిట్ కలపను కొనుగోలు చేస్తున్న స్మగ్లర్లు దానికి అక్రమంగా రవాణా చేసిన కలపను జతచేసి వివిధ వాహనాల ద్వారా అనుమానం రాకుండా సరిహద్దులు దాటిస్తున్నారు. జాతీయ రహదారిపై ఎక్కడ అటవీశాఖ తనిఖీ కేంద్రాలు లేకపోవడం స్మగర్లకు కలిసివస్తోంది. కోటపల్లి మండలం జనగామ శివారులోకి ప్రాణహిత నదిలో తెప్పలుగా టేకు కలప వస్తుందన్న సమాచారం మేరకు అటవీ అధికారులు నిఘా ఉంచారు. కోటపల్లి మండలం వెంచపల్లి సమీపంలోని ప్రాణహిత నది మీదుగా తెలంగాణకు తెప్పల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ఇదిలా ఉండగా మూడు రోజుల క్రితం జన్నారం అటవీ డివిజన్‌లోని కవ్వాల్ సెక్షన్ పరిధిలో విలువైన టేకు చెట్లు నరికివేతకు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కలప స్మగ్లర్లు గుట్టుచప్పుడు కాకుండా కవ్వాల్ బీట్ బోడగుట్ట ప్రాంతంలో మూడు టేకు చెట్లను నరికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే సంఘటన జరిగి వారం రోజులైనా అటవీశాఖ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. కవ్వాల్ సెక్షన్ పరిధిలో పని చేసే అధికారులు నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నట్లు ఈ సంఘటన ద్వారా తెలుస్తోంది. రాత్రి వేళ పెట్రోలింగ్ నిర్వహించకపోవడం, సిబ్బంది స్థానికంగా ఉండక పోవడం వల్లే స్మగ్లర్లు దుశ్చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అక్షయ

### స్టేట్ అథ్లెటిక్ పోటీలో బెల్లంపల్లి విద్యార్థిని



బెల్లంపల్లి, జూలై 4 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లికి చెందిన ఓ విద్యార్థిని అథ్లెటిక్ స్టేట్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచింది. వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2025లో అండర్ 8 ఇయర్స్ గ్రూపులో బెల్లంపల్లి లోటస్ పాఠశాలకు చెందిన అడిచర్ల అక్షయ లాంగ్ జంప్ అథ్లెటిక్స్ ఈవెంట్ లో స్టేట్ లో 5వ స్థానం, జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. స్టేట్ ఈవెంట్ లలో పాల్గొని అత్యంత క్రీడా ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థి అక్షయను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## దూడను చంపాడని కేసు నమోదు

మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)
కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల వాగొడ్డు పల్లెకు చెందిన రాగంశెట్టి మహేందర్ తన దూడను కర్రతో బాది చంపాడని అదే గ్రామానికి చెందిన రాగంశెట్టి అంకుల్ పై హాజీపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై స్వరూప్ శుక్రవారం తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అంకుల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## కుక్కల దాడిలో దూడ మృతి



నిర్మల్, జూలై 4 (ప్రభాత సమాచారం)
నిర్మల్ రూరల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కుక్కల దాడిలో దూడ మృతి చెందింది. రోజు మాదిరి తమ వ్యవసాయ భూమిలో దూడను తాడుతో కర్రకు కట్టేసి వెళ్లిన రైతన్నకు కన్నీళ్లు మిగిలాయి. కర్రకు కట్టేసిన దూడపై విచక్షణ రహితంగా కుక్కలు దాడి చేసి చంపేశాయి. ఎనిమిది వేల రూపాయల విలువచేసే ఈ దూడను కుక్కలు చంపేయడం పట్ల రైతు పోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# సెల్‌ఫోన్‌లు చోరీ చేసి.. పాస్‌వర్డ్‌లు ఓపెన్ చేసి

### ఫోన్ పే, గూగుల్ పే నుంచి నగదు చోరీ - పోలీసులకు పట్టుబడ్డ మైనర్ బాలుడు



సారంగాపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)
ప్రజల వద్ద నుంచి సెల్‌ఫోన్‌లను చోరీ చేసి.. పాస్‌వర్డ్‌లను ఓపెన్ చేసి గూగుల్ పే, ఫోన్ పే ద్వారా మైనర్ బాలుడు డబ్బులు తస్కరించిన ఘటన మండలంలో చేసుకుంది. స్థానిక పోలీసు స్టేషన్ నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, ఎస్సై శ్రీకాంత్ ఈమేరకు వివరాలు వెల్లడించారు. సారంగపూర్ మండలం ఆలూరుకు చెందిన దండు రవికిరణ్, నిర్మల్‌లోని బుధవార్‌పేట్‌కు చెందిన రవికుమార్ కిరాణా షాపునకు వెళ్లి వారం క్రితం ఓ మైనర్ బాలుడు సరుకులు కొనుగోలు చేస్తున్నట్లు నటించి వారి సెల్‌ఫోన్‌ను చోరీ చేశాడు. పాస్‌వర్డ్ తెరిచి ఫోన్ పే యాప్ ద్వారా దండు రవికిరణ్ ఫోన్ నుంచి రూ. 20 వేలు, రవికుమార్ ఖాతా నుంచి రూ. 13 వేలను ఇతర ఖాతాలకు బదిలీ చేసి నగదుగా మార్చుకున్నాడు. ఈ విషయమై సదరు షాపు యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీకాంత్, రూరల్ సీఐ మున్నూరు కృష్ణలు సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ ప్రారంభించారు. సదరు మైనర్ బాలుడు తస్కరించిన ఫోన్‌లలో తన ఫొటోలు తీసుకున్నాడు. అయితే సదరు ఫొటోలు బాధితుల గూగుల్ ఫొటోల్లోకి అప్లోడ్ కావడంతో బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం చేరవేశారు. శుక్రవారం సారంగపూర్ పరిధిలో బాలుడిని అదుపులో తీసుకుని విచారణ చేపట్టారు. అతన్ని వద్ద నుంచి రూ. 38వేల నగదు, ఒక వీవో 5జీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును త్వరిత గతిన ఛేదించిన రూరల్ సీఐ, స్థానిక ఎస్సై, సిబ్బంది ఆకాశ్, వినోద్, ప్రణీత్లను ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమే

జన్నారం, జూలై 4 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణలు సహజమేనని మంచిర్యాల డీఈవో యాదయ్య అన్నారు. దేవుని గూడా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన పిట్ట రాజారావు కు మండల కేంద్రంలోని పిఆర్టియు భవన్లో శుక్రవారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు పనిచేస్తున్నప్పుడు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో గొప్పనైనది అన్నారు. పిట్ట రాజారావు శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని కోరుతున్నామన్నారు కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంఈఓ విజయ్ కుమార్ ఎస్సై గొల్లపల్లి అనూష, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు కొండ్రు జనార్దన్ శ్రీనివాస్, సత్యనారాయణ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## వైద్యం వికటించి యువకుడి మృతి?

రామకృష్ణాపూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)
పట్టణంలోని సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న గొల్లపెల్లి శ్రీనాథ్ (25) శుక్రవారం ఓ ఆర్ఎంపీ వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించి మృతిచెం దాడని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. శ్రీనాథ్‌కు శుక్రవారం ఉదయం కడుపు నొప్పి రావడంతో స్థానిక భగత్ సింగ్ నగర్‌లోని ఓఆర్ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లాం. సదరు ఆర్ఎంపీ ఒక ఇంజక్షన్తో పాటు మాత్రలు ఇచ్చాడు. అనంతరం ఇంటికి వెళ్లగానే శ్రీనాథ్‌కు నోటి నుంచి నురుగులు రావటంతో వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. కాగా, అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. ఆర్ఎంపీ ఇచ్చిన ఇంజక్షన్ వికటించి తమ కుమారుడు మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, మృతికి గల కారణాలు విచారించనున్నట్లు మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

నిర్మల్, జూలై 4 (ప్రభాత సమాచారం)
మొబైల్ ఫోన్ పోతే ఆందోళన వద్దని, ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా మీ సేవ ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ జానకీషర్మిల సూచించారు. https:// www.ceir.gov.in వెబ్ పోర్టల్ ద్వారా ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం చాలా సులభమ న్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న 78 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటిని ఎస్పీ బాధితులకు శుక్రవారం పోలీస్ కార్యాలయంలో అందజేశారు.

## జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టులు

మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)
నిరుద్యోగ, విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన 'హలో నిరుద్యోగి.. చలో హైదరాబాద్'కు వెళ్లకుండా విద్యార్థి సంఘాల నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి చేయలేదని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, చేరాల వంశీ ఉన్నారు.

# ఆర్డీవో వినోద్ కుమార్ బదిలీ

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్ ఆకస్మిక బదిలీ అధికారవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గతే డాది మార్చిలో బాధ్యతలు చేపట్టిన ఆయన ఎన్నికల నిర్వహణతో పాటు ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల విజయవం తంలోనూ కీలకపాత్ర పోషించారు. జిల్లా ఉన్నతాధి కారులకు పాలనాపరంగా అం డగా నిలుస్తూ వస్తున్నారు. తాజాగా సదరు అధికారిని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోని (పీఆర్ఆర్డీ) విభాగానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా అభివృద్ధి శాఖ అధికారిగా పని చేస్తున్న బి.స్రవంతిని ఆర్డీవోగా నియమించారు. ఉత్తర్వులు అందుకున్న ఆమె గంటల వ్యవధిలోనే విధుల్లో చేరేందుకు ఆదిలాబాద్ చేరుకున్నారు. తొలుత అదనపు కలెక్టర్ శ్యామలాదేవిని కలిసేందుకు యత్నించగా ఆమె బిజీగా ఉండటంతో సాధ్యపడలేదు. అనంతరం కలెక్టర్ రాజర్షి షాను కలిసేందుకు క్యాంపు కార్యాలయానికి వెళ్లిన ఆమె రాత్రి వరకు అక్కడ వేచిచూసినట్లుగా తెలుస్తోంది.

# పోలీస్ డ్రెస్‌తో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**గుడిహత్నూర్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

పోలీస్ అవతారమెత్తి ప్రజలను మోసగిస్తూ, డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ పోలీసు శుక్రవారం అరెస్టు చేసినట్లు ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సై మధుకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు లకు అనుమానాస్పదంగా వ్యక్తి కనిపించాడు. సదరు వ్యక్తిని విచారించగా నార్నూర్‌కు చెందిన కుడ్మెత నాగరావ్ అని గుర్తించి సెల్ ఫోన్‌ను పరిశీలించారు. పోలీసు యూనిఫాంతో ఉన్న అతడి ఫొటోలు ఉన్నాయి. వా ట్సా ప్ డీపీలో యూనిఫాం వేసుకున్న ఫొటో పెట్టాడు. వీటిని చూపిస్తూ ప్రజల వద్ద డబ్బు లు వ సూళ్లు చేసినట్లు నేరం ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం

**మామడ, జూలై 4 (ప్రభాత సమాచారం)**

రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో రాజేందర్ అన్నారు. మామడ, సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. పీహెచ్సీ రికార్డులను పరిశీలించారు. వర్షా లు పడుతున్నందున వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య శిబిరాల ను నిర్వహించి చికిత్స అందించాలని సూచిం చారు. ఆరోగ్య కేంద్రం భవనం మరమ్మతు లకు అవసరమైన వివరాల గు రించి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. అదే విధంగా వారంలో రెండుసార్లు డ్రైడే పక్కాగా నిర్వహించాలన్నారు. దోమల వృద్ధిని అడ్డు కోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎన్సీడీ నిర్వహణ అధి కారి ఆశీష్ రెడ్డి, డాక్టర్ రాకేశ్ డిప్యూటీ అధికారి బారె రవీందర్, వైద్యాధికారి మౌనిక పాల్గొన్నారు.

### తనను వేధిస్తున్నారని మంచిర్యాల

# కలెక్టర్‌కు ఉద్యోగిని ఫిర్యాదు

## విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

**మంచిర్యాల, జూలై 4 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఓ శాఖ ఉద్యోగుల మధ్య వివాదం నడుస్తోంది. భూగర్భ జల శాఖ కార్యాలయంలో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగి తనను తోటి సిబ్బంది వేధిస్తున్నారంటూ గత సోమవారం ప్రజావాణిలో నేరుగా కలెక్టర్ కుమార్ దీపక్కు ఫి ర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి విచారణ చేయాలంటూ మరో మహిళా జిల్లా ఉన్నతాధికారిని ఆదే శించారు. దీంతో సదరు మహిళా ఉద్యోగినితో పాటు కార్యాలయంలో ఇతర సిబ్బందిని ప్రాథ మికంగా విచారణ జరిపారు. ఉద్యోగుల నుంచి పలు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగి తన తోటి ఉద్యోగుల పైనే ఫిర్యాదు చేయడం కలెక్టరేట్ ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు శాఖ పరమైన బిల్లుల ఫైళ్ల మాయంపై గతకొద్ది రోజులుగా సిబ్బంది మధ్య వివాదం ఉంది. ఆ శాఖలో పని చేసి బదిలీపై వెళ్లిన అధికారి ఉన్న సమయంలోని పలు బిల్లుల ఫైళ్లు కనిపించకపోవడం, వాటాపై ఆరా తీయడంతో ఉద్యోగుల మధ్య గొడవకు కారణమైనట్లుగా తెలుస్తోంది. మరోవైపు తనను పలు రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని మహిళా ఉద్యోగి ఫిర్యాదు నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచా రణ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి సహచర ఉద్యోగులపై ఏకంగా తనను వేదిస్తున్నారని ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# మెంతులు మొలకలు సహజ సూపర్ ఫుడ్..



మొలకెత్తిన మెంతులు ఆరోగ్యానికి చాలా మేలు చేసే సహజ సూపర్ ఫుడ్. మెంతులు మొలకెత్తడం వల్ల వాటి పోషకాలు మరింత పెరుగుతాయి. ఇది శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ మొలకెత్తిన మెంతులు తీసుకుంటే.. అది అనేక ఆరోగ్య ప్రయో జనాలను అందిస్తుంది. మొలకెత్తిన మెంతులు అధిక మొత్తంలో ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది. ఇది మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా తీసు కోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇంకా వీటితో ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**మొలకెత్తిన మెంతుల ప్రయోజనాలు:**

మెంతి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మొలకెత్తిన మెంతులు తినడం వల్ల దయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మెంతి మొలకలు తాజాదనం, యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి బరువు తగ్గడా నికి సహాయపడతాయి. ఇది ఆకలిని నియంత్రించ డంలో, జీవక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెంతుల మొలకల లో ప్రోటీన్, విటమిన్లు ఎ, బి, సి, ఐరన్ ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది జుట్టును బలోపేతం చేయడానికి జుట్టు రాలడాన్ని నివారింస్తుంది.

మొలకెత్తిన మెంతుల్లో మంచి కాల్షియం, ఐరన్ ఎముకలను బలోపేతం చేస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. మెంతి మొలకలలో యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహా యపడతాయి. ఇది మొటిమలు, ముడతలు, ఇతర చర్మ సమస్యలను తగ్గిస్తుంది. మెంతులు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఫైటోకెమికల్స్‌ను కలిగి ఉంటాయి. మొలకెత్తిన మెంతులు రక్తంలో కొలె స్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మొలకెత్తిన మెంతులు తినడం చాలా సులభం. దీన్ని సలాడ్, సూప్, ఏదైనా రకమైన కూరగాయలలో చేర్చడం ద్వారా తినవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో కూడా దీనిని తినవచ్చు. ఇది శరీరాన్ని తాజాగా ఉంచుతుంది. ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# ఆమ్లా లడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు



ఆమ్లా విటమిన్ సి, ఐరన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్ల నిధి అంటారు. శీతాకాలంలో శరీరం చలిని ఎదుర్కోవడానికి ఎక్కువ శక్తి, పో షకాలను కోరుతుంది. ఈ సీజన్‌లో ఆమ్లా లడ్డు ఒక గొప్ప ఎంపికగా మారుతుంది. దీనిని లడ్డు రూపంలో తినడం వల్ల రుచి మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. జలుబు, ఇతర కాలానుగుణ వ్యాధులను నివా రించడానికి ఉసిరి లడ్డును తీసుకోవడం ప్రయో జనకరంగా ఉంటుంది. ఆమ్లా లడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.

**ఆమ్లా లడ్డు వలన ప్రయోజనాలు:**

కొందరిలో చర్మం, జుట్టు పొడిబారుతాయి. ఆమ్లాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా, జుట్టును బలంగా చేస్తాయి. ఆమ్లా లడ్డును రోజూ తినడం వల్ల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు రాలడం సమస్య తగ్గుతుం ది. ఆమ్లా లడ్డులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జిడ్డుగల ఆహారం తర్వాత కడుపును శుభ్రంగా ఉంచడానికి ఇది ఒక సహజ నివారణ. శరీరాన్ని వెచ్చగా, శక్తివంతం గా ఉంచడానికి ఆమ్లా లడ్డు ఒక అద్భుతమైన ఎంపిక. ఇందులో సహజ చక్కెరలు, పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అంది స్తాయి. ఉసిరి లడ్డులో చక్కెరకు బదులుగా బెల్లం లేదా చక్కెర లేని పదార్థాలను ఉపయోగిస్తే.. అది దయాబెటిక్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉసిరి రక్తంలో చక్కెర స్థాయిలను ని యంత్రించడంలో సహాయపడుతుంది. ఉసిరిలో కాల్షియం, ఇనుము ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఎముకలలో నొప్పి, బలహీనత అనిపిస్తే.. ఉసిరి లడ్డు తినడం వల్ల ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# చెరకు రసంలో నల్ల ఉప్పు కలిపి తాగితే ప్రయోజనాలు తెలుసా..?



వేసవి కాలంలో శరీరం దాహం, అలస టతో ఇబ్బంది పడుతుండగా.. చెరకు రసం ఒక అద్భుతమైన సహజ నివారణ. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగక రంగా ఉంటుంది. కానీ దానికి కొద్దిగా నల్ల ఉప్పు కలిపితే దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. ఆయుర్వేదంలో జీర్ణక్రియను మెరుగుపరిచే అంశాలలో నల్ల ఉప్పు ఒకటిగా చెబుతారు. చెరకు రసంతో కలిపితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ఇది సహాయపడుతుంది. చెరకు రసంలో నల్ల ఉప్పు వేసి తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**చెరకు రసం యొక్క ప్రయోజనాలు:**

చెరకు రసం కాలేయానికి సహజ టానిక్‌గా పనిచేస్తుంది. దీనికి నల్ల ఉప్పును కలపటం వల్ల కాలేయం శుభ్రత, పనితీరు రెండూ మె రుగుపడతాయి. కామెర్లు వంటి వ్యాధులలో కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. చెరకు రసంలో విటమిన్ సి, యాంటీఆక్సి డెంట్లు పుష్కలంగా ఉంటాయి. నల్ల ఉప్పు శరీరం దానిలోని ఖనిజాలను సరిగ్గా గ్రహిం చడానికి సహాయపడుతుంది. తద్వారా రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది. నల్ల ఉప్పులో సోడియం తక్కువగా ఉంటుంది. అధిక రక్త పోటు ఉన్నవారికి ఇది సురక్షితమైనదిగా చెబుతారు. చెరకు రసంతో కలిపి తీసుకు న్నప్పుడు.. ఇది శరీరంలో సోడియంపొటా షియం సమతుల్యతను కాపాడుతుంది, రక్తపోటును నియంత్రిస్తుంది. ఒక గ్లాసు తాజా చెరకు రసంలో అర టీస్పూన్ నల్ల ఉప్పు కలిపి బాగా కలపాలి. శరీరానికి శక్తి అవసరమైనప్పుడు ఉదయం లేదా మధ్యా హ్నం దీనిని తీసుకోవాలి. చల్లదనాన్ని కాపాడుకోవడానికి దానికి పుదీనా ఆకులు లేదా కొన్ని చుక్కల నిమ్మకాయను కూడా కలపవచ్చు.



# ఇంట్లో కొబ్బరి బర్ఫీని ఎలా తయారు చేసుకోవాలి?

కొబ్బరి బర్ఫీ అనేది రుచికరమైన, సరళమైన డెజర్ట్. దీనిని ముఖ్యంగా పండుగలలో తయారు చేస్తారు. ఇంట్లో కొబ్బరి బర్ఫీ చేయడా నికి.. కొన్ని పదార్థాలు అవసరం. అంతేకాదు ఈ కొబ్బరి బర్ఫీని తయారు చేయడానికి సులభ మైన మార్గాలు ఉన్నాయి. వాటి గురించి కొన్ని విషయాలు ఈ ఆర్టికల్‌లో తెలుసుందాం.

**కొబ్బరి బర్ఫీ రెసిపీ:**

వాటి కోసం ఎండు కొబ్బరి తురుము, కండె న్స్‌డ్ మిల్క్, కప్పు చక్కెర, టీస్పూన్ ఏలకుల పొడి, నెయ్యి అవసరం ఉంటుంది. ముందుగా, నాన్‌స్టిక్ పాన్, కడహిలో నెయ్యి వేసి వేడి చేయాలి. ఇప్పుడు పాన్‌లో తురిమిన ఎండు కొబ్బరిని వేసి.. మీడియం మంట మీద 23 నిమిషాలు తేలికగా వేయించాలి. తద్వారా కొబ్బరి సువాసన వస్తుంది. తరువాత కండెన్స్‌డ్ మిల్క్, చక్కెర వేసి బాగా కలిపి మీడియం మంట మీద ఉడికించాలి. మిశ్రమం కాలిపోకుండా ఉండేలా కలుపుతూ ఉండాలి. మిశ్రమం చిక్కగా మారడం ప్రారంభిం చి.. కొబ్బరి, పాలు బాగా కలిసినప్పుడు.. దానికి ఏలకుల పొడి వేసి బాగా కలపాలి. ఇప్పుడు మిశ్ర మాన్ని మరికొంత సమయం ఉడకనివ్వాలి. అది పూర్తిగా చిక్కబడి పాన్ వైపులా వదిలివేయడం ప్రారంభించే వరకు. ఒక ట్రే లేదా ప్లేట్ మీద కొంచెం నెయ్యి రాసి, తయారు చేసిన మిశ్రమా న్ని దానిలో పోసి, ఒక చెంచాతో విస్తరించి. అది చదునుగా అయ్యేలా చేయాలి. ఇప్పుడు దానిని 12 గంటలు చల్లబరచండి. అంతే బర్ఫీ పూర్తిగా చల్లారిన తర్వాత దానిని చిన్న ముక్కలుగా కోయాలి.

# రోజూ పచ్చి కొబ్బరి తింటే ఏమవుతుంది?



జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల కారణంగా అనేక అనారోగ్య సమస్య లను ఎదుర్కోవలసి వస్తుంది. అటువంటి సమయంలో సరైన ఆహారంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. పచ్చి కొబ్బరి తినడం ప్రయోజ నకరంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఒక నెల పాటు పచ్చి కొబ్బరి తినడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**పచ్చి కొబ్బరి తింటే కలిగే ప్రయోజనాలు:**

పచ్చి కొబ్బరి శరీరానికి తక్షణశక్తిని అందిస్తుంది. ఇదిముఖ్యంగా బిజీగా ఉండేవారికి లేదా క్రీడలపై ఆసక్తి ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబ ద్ధకం, ఇతర కడుపు సంబంధిత సమస్యలనుంచి ఉపశమనం కలిగిస్తుంది. పచ్చికొబ్బరిలో సహజ యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యా ధులను నివారిస్తుంది.

పచ్చి కొబ్బరి తినడం వల్ల చర్మం, జుట్టు నాణ్యత కూడా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఆరో గ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం, జుట్టుకు పోషణను అందిస్తాయి. పచ్చి కొబ్బరిని సమతుల్య పరిమాణంలో తినడం వల్ల బరువు తగ్గ వచ్చు. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది అతిగా తినకుండా ఉండటానికి సహాయపడు తుందని నిపుణులు చెబుతున్నారు.

# గోరింట పండింది





**అందానికి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తోంది మెహందీ... వివాహాలు, శుభకార్యాలు, పండుగలకు అతివల చేతుల్లో మెహందీ... మెరిసిపోతోంది.. మెహందీ పెట్టుకోవడం కూడా సంప్రదాయంగా మారిపోయింది.. అతివల మనసును దోచే ఎన్నో రకాల కోన్స్ మార్కెట్లో లభిస్తుండగా, బ్యూటీ పార్లర్లలో కూడా వివిధ రకాల డిజైన్లు చేతులపై వేస్తున్నారు.. కొత్త పెళ్లి కూతుర్లను వివిధ రకాల డిజైన్ల మెహందీతో మురిసి పోయే విధంగా ముస్తాబు చేస్తున్నారు.**
**ఆషాఢ సమాసంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది.**



- **అరచేతిలో అందం**
- **అతివల మనసు దోచుకుంటున్న మెహందీ**
- **మార్కెట్లో అందుబాటులోకి వివిధ రకాల కోన్స్..**
- **ఆసక్తి చూపుతున్న యువతులు**
- **ఎవర్‌గ్రీన్ ఫ్యాషన్ ట్రెండ్‌గా**



గోరింటా పండింది.. కొమ్మా లేకుండా.. ఈ పాట గతంలో ఓ సినిమాలో వినుంటాం. ఈ పాటలో ప్రామాణికం ఎంత ఉందో తెలియదు కానీ ఆషాఢంలో అతివలు గోరింటాకు పెటుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది. సాధారణంగా మహిళలు సౌందర్యానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుంటారు. ముఖ సౌందర్యంతో పాటు చేతులు, కాళ్లను కూడా సింగారించుకుంటారు.



ఆషాఢంలో అయితే గోరింటాకు పెట్టుకుం టారు. ప్రస్తుత పరిస్థితుల్లో గోరింటాకు చెట్లు కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో అరుదుగా కనిపిస్తున్నాయి. దీంతో చేతులకు మైదాకు స్థానంలో రంగుల 'కోన్'లు అందుబాటులోకి వచ్చాయి. అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లతో చేతులను సింగారించుకోవచ్చు.

### ప్రత్యేకతలెన్నో..

ఆషాఢ మాసాన్ని పురాణాల ప్రకారం శూన్య మాసంగా పిలుస్తారు. ఈ మాసంలో ఎలాంటి శుభకార్యాలు, ఇతర ఏ రకమైన కొత్త పనులకు శ్రీకారం చుట్టారు. ఇదే మాసంలో పార్వతీదేవి చేతులకు మైదాకు పెట్టుకుందనేది నానుడి. అప్పటి నుంచి ప్రతి ఆషాఢ మాసంలో మహిళలు చేతులకు మైదాకు పెట్టుకుంటారు. మైదాకు మంచిగా పండితే మంచి మొగుడొస్తాడనే నానుడి కూడా ప్రచారంలో ఉంది. మైదాకు పెట్టుకున్న మహిళల చేతులు బాగా పండితే రుతు క్రమంలో మార్పులు యథాస్థితికి చేరుకుంటాయని అంటారు. నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని పండితులు చెబుతున్నారు.

### ఉపయోగాలెన్నో..

వైజ్ఞానికం, వైద్య శాస్త్రం ప్రకారం మైదాకు (గోరింటాకు) ఏడాదికి ఒక మారు పెట్టుకుంటే మంచిది. వేసవి అనంతరం వచ్చే వర్షాకాలంతో మహిళల శరీరాల్లో అనేక రకాలైన మార్పులు చోటు చేసుకుంటాయి. అందుకే ఆషాఢ మాసంలో ఒక మారు చేతులకు గోరింటాకు పెట్టుకుంటే రుతు క్రమంతో పాటు ఎలాంటి బ్యాక్టీరియానైనా తట్టుకునే శక్తి పెరుగుతుందని వైద్య శాస్త్రం చెబుతోంది. మెదడు లోని నాడీ వ్యవస్థ అరచేతికి అనుసంధానంగా ఉం టుంది. చేతి వేళ్లకు.. అరచేతి భాగంలో మైదాకు పెట్టు కుంటే ఇతర రోగాలు దరిచేరవని సూచిస్తున్నారు. అంతేగాకుండా శరీరంలో ఉన్న వేడి తొలగిస్తుంది.











# ట్రిపుల్ ఐటీ మెరిట్ లిస్టు విడుదల

- జాబితాలో 72శాతం బాలికలు
- 7 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- బాసర, మహబూబ్‌నగర్‌లో ఆగస్టు 4 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం
- వివరాలు వెల్లడించిన ఇన్‌చార్జీ వీసీ గోవర్ధన్






**ముథోల్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

బాసర, మహబూబ్ నగనర్‌లో ఉన్న రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటి) విద్యార్థుల ప్రవేశ జాబితాను బాసర ఆర్జీయూకేటి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేశారు. బాసర ఆర్జీయుకేటి పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థుల ప్రవేశ జాబితాను విడుదల చేసి వివరాలను మీడియాకు వెల్లడించారు. బాసర ఆర్జీయూకేటిలో 1600, సీట్లు, ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు అయిన మహబూబ్‌నగర్‌కు 190 సీట్ల భర్తీ కోసం 20258 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని వీసీ పేర్కొన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం 1690మంది విద్యార్థులకు మెరిట్ ఆధారంగా సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు జాబితాను యూనివర్సిటీ వెబ్సైట్‌లో చూసుకోవాలన్నారు. బాసర, మహబూబ్ నగర్ ఆర్జీయూకేటిలకు ఎంపికైన విద్యార్థులకు బాసర యూనివర్సిటీలోని ఈనెల 7, 8, 9, తేదీల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థుల మెరిట్ ఆధారంగా వెబ్సైట్‌లో పేర్కొన్న తేదీల ప్రకారం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. కౌన్సిలింగ్ కు హాజరుకాని విద్యార్థులు సీట్లు కోల్పోతారన్నారు. ఆ సీట్లను వెయిటింగ్‌లో ఉన్న విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని వీసి తెలిపారు. ఆగస్టు 4వ తేదీ నుండి అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ప్రత్యేక కేటగిరీలకు చెందిన 158 సీట్ల కు కౌన్సిలింగ్ వేరుగా ఉంటుందన్నారు. అయితే సెలక్షన్ లిస్ట్ లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు మాత్రం 24 మార్కులు అదనంగా కలపడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు అధికంగా సీట్లు వచ్చాయన్నారు. ఈ విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఇబ్బందులకు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. అయితే తెలంగాణలోని 33 జిల్లాలో నిజామాబాద్‌కు 297 సీట్లు అత్యధికంగా రాగ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు 1సీటు మాత్రం మే వచ్చింది. ఎంపికైన విద్యార్థులో బాలికలు 72 శాతం,బాలురు 28 శాతం మంది ఉన్నారు. ఇందులో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు 88 శాతం, ప్రకయివేట్ పాఠశాల విద్యార్థులు 12శాతం ఎంపిక అయ్యారు. సమావేశంలో ఓఎస్‌డి మురళీధర్సన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, బండి హరికృష్ణ, విఠల్, బావుసింగ్, పిఆర్ఓ విజయ్ కుమార్ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మీడియాకు తప్పని ఆంక్షలు..!**

బాసర ఆర్జీయూకేటిలో మళ్ళీ మీడియాకు ఆంక్షలు తప్పటం లేదు. సంబంధిత అధికారులు అవలంబిస్తున్న వైఖరి పై జర్నలిస్టులు మండిపడుతున్నారు. పూర్తి వివరాల్లో వేళితే.. బాసర, మహబూబ్‌నగర్ ఆర్జీయూకేటిలో విద్యను అభ్యసించడానికి విద్యార్థుల ప్రవేశ జాబితా ను శుక్రవారం బాసర యూనివర్సిటీలో విసి గోవర్ధన్ విడుదల చేశారు. అయితే కార్యక్రమానికి జర్నలిస్టులకు యూనివర్సిటీ నుండి ఆహ్వానం పంపారు. జర్నలిస్టులు యూనివర్సిటీ మెయిన్ గేట్ దగ్గర నుండి అనుమతి తీసుకోని క్యాంపస్ లోపల ఉన్న పరిపాలన భవనం వరకు తమ వాహనాల్లో వెళ్తుండగా, యూనివర్సిటీ డిఎస్పీ రాజేష్ తన వాహనంలో అక్కడి వరకు రావటం జర్నలిస్టులకు ఆశ్చర్యానికి గురిచేసింది.



# ప్రజల మనిషి జోగు రామన్న

## బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన వ్యక్తి మా జీమంత్రి జోగు రామన్న అని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కొనియాడారు. శుక్రవారం ఆదిలాబాద్‌లో మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న జన్మదిన వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత జోగు రామన్నకు దక్కుతుందన్నారు. పుట్టిన రోజు సందర్భంగా జోగు రామన్న వివిధ ఆలయాల్లో పూజలు చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేయగా, 465 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ బేల మండల నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలానికి చెందిన నేతలు ఆదిలా బాద్‌లోని ఎస్‌టీయూ భవనంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. వందల సంఖ్యలో కార్యకర్తలు రక్తదానంలో పాల్గొని సేవా దృక్పథాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రౌత్ మనోహర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, ఆడనేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్, నాయకులు గంభీర్ ఠాక్రే, దేవన్న, జకుల మధుకర్, మాస్ తేజ్‌రావ్, సంతోష్, విపిన్, బత్తుల సుదర్శన్, బద్దం ప్రకాశ్ రెడ్డి, గోడే మధుకర్, తాన్ బా ఠాక్రే, వైద్య కిషన్ రావ్, విశాల్, సదిక్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో సమస్యలపై కలెక్టర్ ఆరా







- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ రెసిడెన్షియల్ విద్యా సంస్థలను రాత్రి వేళ తనిఖీ చేసిన కలెక్టర్
- మున్సిపల్ పరిధిలోని జ్యోతిబా పూలే పాఠశాలలో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశం..

**ఆదిలాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ రెసిడెన్షియల్ విద్యా సంస్థలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థు లకు అందుతున్న విద్యా, మౌలిక సదుపాయాల పరిరక్ష ణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపట్టారు. మొదటగా, గిరిజన సంక్షేమ బాలురు పాఠశాల, కళాశాలను సంద ర్శించి తరగతుల గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరు ను పరిశీలించారు. డార్మెటరీలు, టాయిలెట్లు తదితర వసతులపై ఆరా తీశారు. అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం అను కుంట మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ డ్రెయినేజ్ సమస్యలు, రోడ్డు సదుపాయాల లేకపోవడం, వీధి దీపాల లేమి వంటి అంశాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, భోజనం నాణ్యతలో ఎటువంటి అలసత్వం వహించవద్దని సూచించారు. భోజనానికి వాడే సరుకులు నాణ్యమైనగా ఉండాలని, తాజా కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని వారికి ఆయన సూచించారు. ఆయా విద్యా సంస్థల ప్రిన్సి పల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

# అన్నివర్గాలకు సమాన అవకాశాలు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే - దివ్యాంగులకు ట్రై సైకిల్‌ల పంపిణీ



**ఆసిఫాబాద్, జూలై 4 (ప్రభాత సమాచారం)**

సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగా ల్లో సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీ ఎం క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, యూనిట్ హెడ్ ఏకే మిశ్రాలతో కలిసి పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు దివ్యాంగుల అవసరాలను తీర్చడంలో సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యతగా తీసుకోవా లని కోరారు. సామాజిక సంక్షేమం పట్ల సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం తమ నిబద్ధతను చాటిందని అభినందించారు. అనంతరం 20 మంది దివ్యాంగులకు మోటార్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్ట రేట్ లో కోడిగుడ్లు సేకరణ కమిటీతో సమావేశం నిర్వహిం చారు. ప్రభుత్వ గురుకుల ఆశ్రమ. సంక్షేమ వసతి గృహాలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన కోడిగుడ్లను సరఫ రా చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అనంతరం దొడ్డి కొమురయ్య వర్ధంతి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, డేవిడ్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.